# దయ్యాలు చెప్పిన కథలు

'కావ్యశ్రీ'

**ఎప్పటిలాగానే** ఆ మరునాటి రాత్రి కూడా దయ్యాలన్నీ దొంగిలించి తెచ్చుకున్న అన్నం, కూరలు వడ్డించుకుని పంక్తి భోజనాలు చేసి, మర్రిచెట్టు కింద మంట వేసుకుని చలికాగుతున్నాయి. ఆకాశంలో మబ్బులు గుమిగూడుతున్నాయి. ఎక్కడో ఫెళఫెళమని ఉరిమింది. దూరంగా తళుక్కుమని మెరిసింది. సన్నగా వీస్తోంది చలిగాలి. ముసలి దయ్యం ఆకాశం వంక చూసి అంది—

"ఉరుములు, మెరుపులు వస్తున్నాయే!"

"వస్తే మాత్రం మనలనేం చేస్తాయి?"

"చలి కాలంలో వానలేమిటి? రోజులు మారి పోయాయి."

"నువ్వు వచ్చి చాలాకాలమైనట్టుంది. నేను మొన్ననేగా వచ్చాను. మనుమలు బాగా మారి పోయారు. ఇప్పుడు దేశం నిండా దేవేంద్రులే. ఎక్కడ చూసినా సక్కుబాయిలే."

"అంటే ఏమిటయ్యా, అల్లుడూ?"

"ఆ నాటి సక్కుబాయి అత్త పోరు పడలేక శ్రీకృష్ణునిలో లీనమై పోయింది. ఈ నాటి సక్కుబాయిలు అత్తలు కోరిన కట్నాలు తేలక కిరసనాయిలు మంటల్లో లీనమై పోతున్నారు. పతిదేవుళ్ళు కావలసిన మగరాయుళ్ళు దేవేంద్రులై పోతున్నారు. ఎంతమంది అహల్యల జీవితాలు బండబారినా ఈ నాటి దేవేంద్రులకు శాపాలు తగలటం లేదు. అందుకే ప్రకృతి మారి పోయింది. అకాల వర్షాలు వస్తున్నాయి. వరదలు, ఉప్పెనలు ముంచుతున్నాయి. గాలి వానలు సర్వనాశనం చేస్తున్నాయి."

"వరద వచ్చినా, వాన వచ్చినా మనకు పోయేదేమీ లేదు. 'వాయువశంబులై ఎగసిన వారిధరంబులు మింట గూడుచున్ పాయుచునుండు కైవడి' అని పోతనామాత్యుడు చెప్పినట్టుగా ఎక్కడో కలుస్తాం, ఎంత దూరమో వెళతాం, ఎప్పుడో విడిపోతాం! తప్పదు కదా! ఈ చెట్టుకాకపోతే మరొక చెట్టు!"

"నన్ను ముఖ్యమంత్రిని చేస్తే గాని మీరు వెళ్ళటానికి వీల్లేదు."

"ఇదిగో, తారక మహారాజ్! చచ్చినా నీకు పదవీ వ్యామోహం పోలేదేమయ్యా? 'రాజాంతం నరకం ధ్రువం' అన్నారు. అంటే రాజ్యపాలన చేసిన వాళ్ళకు నరకం తప్పదట! ఆ నరకంలో పడి కొట్టుకునే కన్న ఇలా స్వేచ్ఛగా, యథేచ్ఛగా ఉండటం మంచిది కదయ్యా."

"అక్కరలేని తర్క మీమాంస లెందుకు లేవయ్యా? పుణ్యపాపాలతో మనకు సంబంధం లేదు కదా! ఇక్కడున్నంత కాలం ఇలా హాయిగా ఉందాం. వర్షం పడితే మంట ఆరిపోతుంది. ఈలోగా కథ విందాం. ఇంజినీర్ మంజులరావు కథ చెప్పవయ్యా, కనకాచలం!"

కథా శ్రవణ కుతూహల శీలియైన ఆంజనేయులు హెచ్చరించగానే ఇంజినీర్ మంజులరావు కథ ప్రారంభించాడు కనకాచలం.

## ఇంజినీర్ మంజులరావు కథ

అదొక కార్పొరేషన్. అక్కడ పనిచేసే వాళ్ళందరూ డెప్యుటేషన్ మీద ఇతర డిపార్టుమెంట్సు నుంచి వచ్చిన వాళ్ళే! అందుకే ఆ కార్యాలయం నానా జాతి సమితిలా ఉండేది. ఇంజినీర్ మంజులరావు పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు నుంచి వచ్చాడు. హెడ్ క్లార్కు కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు వాడు. వాళ్ళిద్దరు కలసి లంచాలు గుంజి పంచుకుంటున్నారు. కార్పొరేషన్ అధినేత మిలిటరీ ఆఫీసరు. సాంకేతిక పరిజ్ఞానం లేని వాడు. అందువల్ల మంజులరావుదే పై చేయిగా ఉండేది.

పోస్టులో ఒక కాగితం వచ్చింది. వీరభద్రయ్య కన్నులు దాని మీదనే నిలిచిపోయాయి. కాగితం బరువు చూశాడు. వాసన చూశాడు. అసలు విషయం పసిగట్టేశాడు. పార్టీ వచ్చే వరకు దాన్ని తాకకూడదని భద్రంగా దాచాడు.

పార్టీ కోసం ఎదురు చూస్తున్న వీరభద్రయ్యకు రోజు ఒక సంవత్సరంలా గడుస్తూంది. అనుకున్నది వచ్చి చేతిలో పడితే తప్ప అతనికి నిద్ర పట్టదు. అన్నం రుచించదు. అందుకే తమలపాకులు నములుతుంటాడు.

వారం రోజుల తర్వాత ఆ కాగితం తాలూకు పార్టీ భీమారావు వచ్చాడు. రాజధనిలో ఉన్నట్టుగా ఇక్కడ పైరవికారులు లేరు. కూలి తీసుకుని వెళ్ళి భోజనానికి వచ్చే వాళ్ళు, కూలి తీసుకుని శవం దగ్గర ఏడ్చేవాళ్ళు దొరుకుతారు రాజధాని నగరంలో. ఇక్కడ ఎవరి ఏడుపు వాళ్ళే ఏడవాలి. అంధుకే ఏడిచే వాడికి, ఆ ఏడుపు నాలకించి ఆనందించేవాడికి కొద్దిగా ఇబ్బందిగా ఉంటుంది.

తనకు తాను పరిచయం చేసుకుని వచ్చిన పని చెప్పాడు భీమారావు. గరికను చూసిన గాడిద తోకలా కదిలాయి వీరభద్రయ్య చెవులు. భీమారావును కుర్చీలో కూర్చోమని ఉచిత మర్యాదలు చేశాడు. భద్రంగా దాచిన కాగితాన్ని బయటకు తీశాడు. దాని వంక, భీమారావు వంక చూపులు మార్చి మార్చి చూశాడు. అదేమిటో, ఎందుకో తెలియనట్టుగా బెల్లం కొట్టిన రాయిలా కూర్చున్నాడు భీమారావు.

మామూలు కోసం చూస్తున్న వీరభద్రయ్య సూటిగా అడగలేక పళ్ళికిలించాడు. చేతులు నలుపుకున్నాడు. కళ్ళతో సెగలు చేశాడు. కాళ్ళు టేబిలు కింద ఉండిపోయాయిగానీ, వాటితో ఏం చేసేవాడో! ఏం చేసేవాడు? బహుశా ఒంటెలా నాట్యం చేసేవాడేమో! ఎన్ని చేసినా అర్థం కానట్టు, పైగా అదేం రోగమో అన్నట్టు జాలిగా చూశాడు భీమారావు. ఇక లాభం లేదని నానా జాతి సమితిలో తక్కిన వాళ్ళకు వినపడకుండా మెల్లగా అన్నాడు బీరువా చాటున కూర్చున్న హెడ్ గుమాస్తా వీరభద్రయ్య.

"దీనికి మామూలుందండీ !"

"ఆ విషయం నాకు తెలుసునండీ."

వీరభద్రయ్య మనసు తేలికపడింది. పొద్దు తిరుగుడు పువ్వులా అతని వైపు తిరిగి ఆశగా చూస్తున్నాడు. మిత్ర రాజ్యాలు కూడబలుక్కున్నట్టుగా మెల్లగానే అన్నాడు భీమారావు.

"మీ కింద ఆఫీసులో ఉన్న గుమాస్తా నాకు తెలుసులెండి. అతనే అన్ని విషయాలు చెప్పి పంపించాడు. ఏదో ఒక పద్ధతి అమల్లో ఉంది. ఈనాడు మీరు కొత్తగా పెట్టింది కాదు కదా ! ఎప్పుడో బ్రిటిష్ వాళ్ళ హయాం నుంచీ ఆచారంలా సాగుతోంది. కాదంటే అన్నిటితో బాటు దీనికి కూడా రేట్లు పెరిగాయి. ఏ ఆఫీసుకు వెళ్ళినా ఇది మామూలే కదా. అందరు చేస్తున్నప్పుడు నేను కాదని ఎలా గంటాను?"

"అంతే! అంతే!"

"కాకపోయినా ఈ కరువు రోజుల్లో మీకు వచ్చే జీతంతో బతకాలంటే సాధ్యపడుతుందా? కరువు భత్యం పెంచామంటున్నారు గానీ, ధరలతో సమానంగా జీతాలు పెరుగుతున్నాయా?"

"బాగా సెలవిచ్చారు!"


"మీ చిన్న గుమాస్తా చెప్పినట్టే చేస్తాను

(ఇవి కేవలం హాస్యంకోసం కల్పించబడిన కథలు. మీ స్వరూప స్వభావాలు కానీ, పేరు, ఉద్యోగం కానీ, డిపార్టుమెంటు కానీ ఇందులో కనబడితే భుజాలు తడుముకోకండి. అవన్నీ మీ పక్క వాళ్ళవిగా భావించి చదువుకోండి. అంతే!

\- రచయిత)

తెండి."
"ఏం చెప్పాడు?"
"ఇంజినీరు గారికి వెయ్యి, మీకు అయిదు వందలు అన్నాడు. దానికి ఇష్టపడే వచ్చాను. అంతా కలిపి మీ చేతికి స్తే చాలు, పనయిపో తుందని కూడా చెప్పాడు."
వీరభద్రయ్య ముఖం మరింత వికసించింది. తన కా విషయంలో వచ్చేది రెండు వందలే అనుకున్నాడు. అటువంటిది అయిదు వందలు కావడంతో లోలోన మురిసిపోయి చిన్న గుమాస్తాకు మనసులోనే ధన్యవాదాలర్పించాడు. ఆ హుషారులో చేయి చాపాడు.

"మరి....."
"పని పూర్తి చేయండి. మావాడిని బ్యాంక్‌కి పంపాను. చెక్కు మార్చుకుని గంటలో వచ్చేస్తాడు. వాడు రాగానే నేను డబ్బు తెస్తాను. మీ రీలోగా పని పూర్తి చేయండి" అంటూ వెళ్ళిపోయాడు భీమరావు. చేయవలసిన పనిని చకచకా చే సేస్తున్నాడు వీరభద్రయ్య. గంట తరువాత తిరిగి వచ్చిన భీమరావు తిన్నగా మంజుల రావు దగ్గరకు వెళ్ళి అన్నాడు—
"సార్ ! ఇక్కడ జరగవలసినదంతా మీ హెడ్ గుమస్తా వీరభద్రయ్య గారు చెప్పారు. తమ కివ్వవలసిన వెయ్యి రూపాయలు కూడా ఆయనే తీసుకున్నారు. ఆయన ద్వారానే మీకు రావాలట కదండీ! అది మీకు చేరుతుందా, లేక తీసుకొచ్చి మీకే ఇమ్మన్నారా?"
"అతనే ఇస్తాడులే! మరి అతనిది ?"
"అయిదు వందలు ఇచ్చేశాను, సార్ !"
"దొంగ వెధవ ! అంత తీసుకున్నాడా ?"
"పోనీలెండి, సార్ ! పిల్లలు గలవాడు."
"సరే ! కాగితాలు పట్టుకు రమ్మనండి."
ఆ గదిలో నుంచి బయటకు వచ్చి వీరభద్రయ్య దగ్గరకు వెళుతున్నాడు భీమరావు. అతను బయటకు రాగానే నలుగురు పెద్ద మనుషులు లోపలకు వెళ్ళి మంజుల రావుతో మాట్లాడుతూ కూర్చున్నారు. భీమరావును చూడగానే అడిగాడు వీరభద్రయ్య—
"తెచ్చారా?"
"ఇచ్చేశాను కూడా!"
"ఎవరికి?"



"ఇంజినీర్ గారికి!"

"మరి నాది?"

"మీది కూడా ఆయన చేతికే ఇమ్మన్నారు. మీ రిద్దరు ఒకటేనట కదా! పెద్ద వారు అలా అన్నప్పుడు కాదనటం బావుండదని ఇచ్చేశాను. నా కాగితాలు తెమ్మన్నారు. కావాలంటే మీరే వెళ్ళి కనుక్కోండి. తొందరగా ఇవ్వాలి నా కాగితాలు! ఆలస్యమైతే రైలందదు."

ఇంజినీర్ మంజులరావు పీనా ిసి మనిషి. పైగా ఇద్దరు పెళ్ళాలు. చేతికి చిక్కిన దాన్ని జారనివ్వడు. అయిదు వందలు ఎందుకు, ఎప్పటిలా రెండు వందలు చాలులే అంటాడేమోనని వీరభద్రయ్య భయం. వెళ్ళి అడుగుదామంటే మంజులరావు దగ్గర ఎవరో కొత్తవాళ్ళు ఉన్నారు. భీమరావు బండి వెళ్ళిపోతుందని మరీ తొందర పెట్టసాగాడు. ఇక తప్పదన్నట్టుగా కాగితాలు పట్టుకుని మంజులరావు దగ్గరకు వెళ్ళాడు వీరభద్రయ్య. అతని వెనుకనే వెళ్ళాడు భీమరావు.

"ఏమిటా కాగితాలు?"

"భీమరావుగారి ఆర్డర్సు, సార్."

"అన్నీ సరిపోయాయా?"

"సరిపోయాయి! రైలు అందదని కంగారు పడుతున్నారు."

వీరభద్రయ్య ఇచ్చిన కాగితాల మీద చకచకా సంతకాలు చే ిసి ఇచ్చేశాడు మంజులరావు. ఆ కాగితాలు తీసుకుని థ్యాంక్స్ చెప్పి వెళ్ళిపోయాడు భీమరావు. అతను వెళ్ళగానే నలుగురు పెద్దమనుషులు కూడా వెళ్ళిపోయారు. ఆత్రంగా ఉన్న వీరభద్రయ్య ఆశగా అన్నాడు-

"సార్! భీమరావు—"

"మంచివాడులా ఉన్నాడు. నీ మామూలు రెండు వందలు అయితే అయిదు వందలు చేశావట! కొత్త జి. ఓ. ఇచ్చావన్న మాట! నీకు అయిదు వందలు అయితే నాకు పాతిక వందలు కావాలి కదా! నీ సంగతి నువ్వు చూసుకున్నావు కానీ నా సంగతి పట్టించుకోలేదు. సరేలే! ఏదో ఏడు! ఇలా తే!"

"ఏమిటి, సార్?"

"అతను ఇచ్చిన వెయ్యి రూపాయలు!"

"మొత్తం మీ చేతికి ఇచ్చానన్నాడు!"


"ఛ! ఛ! నీకు ఇచ్చానని నాతో చెప్పాడు."

"అయ్యో! నాకివ్వలేదండీ!"

"శుద్ధ వెధవలా ఉన్నావే! ఇవ్వకుండా నా చేత సంతకాలు ఎందుకు చేయించావు? పైగా కొత్తవాళ్ళు ఉండగా తగలడ్డావు. అక్కడికీ అడిగాను అన్నీ సరిపోయాయా అని! ఏమన్నావు? సరిపోయాయన్నావు! ఇవ్వకపోతే సరిపోయాయని ఎందుకు చెప్పావు? బుద్ధి లేదూ?"

"రూల్సు సరిపోయాయని నా అభిప్రాయం, సార్!"

"అఘోరించలేకపోయావ్! రూల్సు సరిపో




తాయో, లేదో నాకు తెలియదా? నాకన్న నీకు ఎక్కువ తెలుసా? మళ్ళీ దొరుకుతాడా వాడు? ఎలా దొరుకుతాడు?"

"ఇచ్చిన ఆర్డరు రద్దు చేద్దాం, సార్!"

ఏడిశావ్! ఎలా రద్దు చేస్తావు? ఎందుకని రద్దు చేస్తావు? తప్పు అయితే ముందు ఇవ్వనే కూడదు. ఇచ్చిన తర్వాత ఇప్పుడు మళ్ళీ రద్దు చే స్తే మొత్తం డొంకంతా కదులుతుంది. అది లాభం లేదు."

"మరేం చేద్దాం, సార్?"

"నా వెయ్యి నీ జీతంలో పట్టుకుంటాను."

"అయ్య బాబోయ్! చచ్చిపోతాను."

"చ స్తే చావు. నా కనవసరం."

విసురుగా లేచి వెళ్ళిపోయాడు మంజులరావు. కొయ్యబారిపోయాడు వీరభద్రయ్య. రావల ిసిన అయిదు వందలు రాకపోగా జీతంలో నుంచి వెయ్యి రూపాయలు ఇచ్చుకోవాలంటే ప్రాణం గిలగిలలాడింది. డబ్బు దగ్గర మొహమాట పడడు మంజులరావు.

జీతాల రోజు వచ్చింది. వీరభద్రయ్య భయపడినట్టుగానే అతని జీతంలో నుంచి వెయ్యి రూపాయలు తీసుకుని పూర్తిగా ఇచ్చినట్టు సంతకం చేయించాడు మంజులరావు. వీరభద్రయ్య నెత్తి, నోరు బాదుకున్నా ప్రయోజనం లేకపోయింది.

చిన్న భార్య కొడుక్కి మూ డు చక్రాల సైకిలు కొన్నాడు మంజులరావు. దానితో పెద్ద భార్య పేచీ పెట్టి తన కొడుక్కి స్కూటరు కొనిపించింది. ఆమె కొడుకు నళినీ మోహన్ హైస్కూల్లో చదువుతున్నాడు. డ్రైవింగ్ సరిగ్గా రాకపోయినా, లైసెన్సు లేకపోయినా స్కూటరు మీదే స్కూలుకు వెళుతున్నాడు నళినీ మోహన్.

ఒక రోజున నళినీమోహన్ స్కూలుకు వెళుతున్నాడు స్కూటరు మీద. రోడ్డు మీద జనం అంతగా లేరు. అయినా నెమ్మదిగానే వెళుతున్నాడు. వయసులో ఉన్న ఒక అమ్మాయి కంగారుగా రోడ్డు దాటుతూ అడ్డంగా వచ్చి స్కూటరు కింద పడబోయి నళిని మోహన మీద పడింది. అతను కింద పడ్డాడు. అతని మీద పడింది ఆ అమ్మాయి. వెంటనే నలుగురు వచ్చి నళినీ మోహన్ కాలరు పట్టుకున్నారు. దారిని పోయేవాళ్ళు ఆగి చూస్తున్నారు. ఎక్కడ నుంచి వచ్చాడో వీరభద్రయ్య అక్కడ ప్రత్యక్షమయ్యాడు. అతన్ని చూ ిసి బిక్క మొగం పెట్టాడు నళినీ మోహన్।

"మా ఇంజినీర్ గారి అబ్బాయి. విడిచి పెట్టండి."

"ఎందుకు విడిచి పెట్టాలి? డబ్బుంది కదా అని కళ్ళు మూ సుకుని మనుషుల మీద నుంచి నడుపుతాడా స్కూటరు? వయసులో ఉన్న అమ్మాయి కదా అని కావాలనే గుద్దించాడు. ఇటువంటి రౌడీ వెధవల్ని విడిచి పెట్టకూడదు. జైలుకు పంపించాలి. లాక్కు పదండిరా పోలీసు స్టేషన్‌కి!"

"ఆగండి!"

"ఎందుకు?"

"మాబాడికి డ్రైవింగ్ లై సెన్సు లేదయ్యా, బాబూ!"

"అయితే తప్పకుండా కేసు పెట్టాలి."

"కొంప మునుగుతుంది."

"ఎవరి కొంప?"

"మాకొంపే!"

"అయితే మా కేం?"

"ఆగండయ్యా. మీరు రిపోర్టి స్తే కుర్రాడు జైలుకు పోతాడు. స్కూటర్ పోలీసు స్టేషన్‌కి పోతుంది. తిరిగివచ్చేటప్పటికి దాంట్లో ఇంజను ఉండదు. దానివల్ల మీ కేమిటి లాభం?"

"ఇటువంటి జులాయి వెధవలకి బుద్ధి చెప్పాలి. వేలెడులేడు-అప్పుడే అమ్మాయిలను అల్లరి పెట్టటానికి తయారయ్యాడు. వీడిని వదలటానికి వీల్లేదు" అన్నాడు నలుగురిలో ఒకడు.

నళినీమోహన్ కళ్ళలో నీళ్ళు కమ్మాయి. పెదాలు వణుకుతున్నాయి. "సిగ్గుతో తల

వాలిపోయింది. అమ్మాయి మాత్రం చిరునవ్వుతో నళినీమోహన్ వంకే చూస్తోంది. ఆ పిల్ల వంక చూ ిన కళ్ళురుజేశాడు వీరభద్రయ్య. ఆ పిల్ల చటుక్కున ఫీలింగ్ మార్చే ిన తల వంచుకుంది. వీరభద్రయ్య బతిమాలుతూ అన్నాడు-

"చూడండి, బాబూ- దెబ్బ తగిలింది అమ్మాయికి. అవమానం జరిగింది అమ్మాయికి. అందువల్ల నష్టపరిహారం అమ్మాయికే ముట్ట జెప్పాలి. ఆ పావతో నే నేదో సర్దుబాటు చేసుకుంటాను. మీకెందుకు, బాబూ? మీరు వెళ్ళండి."

"అదేదో మా ముందే జరగాలి!"

"ఏం బాబూ? నళినీ! ఏం చేద్దాం?"

"నాన్నగారికి ఫోన్ చేయండి, అంకుల్!"

పక్కనే ఉన్న ప్రభుత్వ సారా దుకాణంలో నుంచి మంజులరావుకి ఫోను చేశాడు వీరభద్రయ్య. లండన్ వెళ్ళి ఎఫ్.ఆర్.ఎ ిఎ. చదువుతాడనుకున్న కొడుకు ఇప్పుడే జైలుకు వెళ్ళాలనగానే బెంబేలు పడిపోయాడు మంజులరావు. ఆ వూహనే భరించలేక పోయాడు. వీరభద్రయ్య చెప్పినట్టుగా మూ డు వేలు పట్టుకుని జీపెక్కి పది నిమిషాల్లో అక్కడకు వచ్చాడు. కొడుకు ముఖం చూ ిన బాధతో విలవిల్లాడిపోయాడు. ఎదుటి వాడిని పీడించి లంచాలు గుంజేటప్పుడు ఏ నాడూ అటువంటి బాధ ననుభవించలేదు ఇంజినీర్ మంజులరావు.

వీరభద్రయ్య, మంజులరావు చాటుకు వెళ్ళి రహస్య సమాలోచనలు చేశారు. మంతనాల అనంతరం మూ డువేలు వీరభద్రయ్య చేతిలో పెట్టి తన హోదా నలుగురికీ తెలియాలన్నట్టు జీపెక్కి కూర్చున్నాడు మంజులరావు.

నలుగురు పెద్ద మనుమల సమక్షంలోను దెబ్బతిన్న అమ్మాయి చేతిలో రెండువేలు పెట్టాడు వీరభద్రయ్య. ఆ పిల్ల కళ్ళు తేలసి ిన చూస్తుంటే గుడ్లురిమి చూశాడు. తల వంచుకుం దా పాప!

తగాదా రాజీ అయిపోయింది. నలుగురు పెద్ద మనుమలకు నాలుగు వందలిచ్చాడు వీరభద్రయ్య. వెళ్ళిపోయారు పెద్ద మనుములు-కిరాయి పెద్ద మనుములు! మిగిలిన ఆరు వందలు చాటుగా పాంటు జేబులో కుక్కుకున్నాడు వీరభద్రయ్య. తరువాత అప్పయ్యలా తిప్పుకుంటూ జీపు దగ్గరకు వెళ్ళాడు.

"ఊ! రా! జీ పెక్కు! వెళదాం."

"తమరు పదండి, సార్!"


"ఇంకా ఇక్కడ నీకేం పని?"

"ఆ పావను వాళ్ళింటి దగ్గర విడిచి వస్తాను. డబ్బుతో ఉంది కదా! నలుగురూ చూశారు. రౌడీ ముఠా! ఎవడి కేం బుద్ధి పుడుతుందో! ఆడపిల్ల! తమరు పదండి!"

"నళినీ!"

"ఏం డాడీ?"

"స్కూటర్ తేగలవా?"




"తెస్తాను! మీరు వెళ్ళండి!"

"స్కూటర్‌కి దెబ్బ తగిలిందా?"

"లేదు, డాడీ!"

"స్టార్ట్‌చే ిన చూడు."

స్కూటర్ స్టార్ట్ చే ిన ముందు వెళ్ళాడు నళినీ మోహన్. వెనుకను జీపులో వెళుతున్నాడు మంజులరావు. జేబు తడుముకుని హాయిగా నిట్టూర్చాడు వీరభద్రయ్య.

నళినీమోహన్ ఇంటికి వెళ్ళేటప్పటికి అతని సవతి తమ్ముడు నాలుగేళ్ళ గిరిబాబు మూ డు చక్రాల సెకిలు తొక్కుకుంటూ కిలకిలా నవ్వుతూ అన్నాడు-

"పడ్డావా, అన్నయ్యా?"

"నోరు మూ నుకో!"

"ఇంచక్కా నా సెకిలే మంచిది."

"దాచుకో! కాలేజీకి వెళుదువు గాని."

కోపంగా చూస్తూ ఇంట్లోకి వెళ్ళిపోయాడు నళినీమోహన్. కొడుకు కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్న అతని తల్లి ప్రాణం కుదుట పడింది.

రిక్షా గుమ్మంముందు ఆగగానే హుషారుగా గెంతి లోనికి పరుగెత్తి రెండు వేల రూపాయలు తల్లికిస్తూ కిలకిల నవ్వుతూ అన్నదా దెబ్బతిన్న అమ్మాయి-

"అమ్మా! నాన్నగారు ఎంత బాగా నాటకమాడారో! చిన్నప్పుడు నాటకాలు వే సేవారా? అచ్చంగా ఇంట్లో చెప్పినట్టుగానే జరిగింది."

"చాల్లే! గట్టిగా వాగకు!"

"నళినీమోహన్ బాగున్నాడే! భలే గట్టిగా ఉన్నాడు."

"సంతోషించాంలే! నీకు దెబ్బలు తగల్లేదు కదా?"

"నేనే అతని మీద పడ్డాను. నాకెలా తగుల్తుంది?"

"నోరుమూ నుకో! గోడలకు చెవులుంటాయి. ఇదిగో! నేను ఆఫీసుకు వెళుతున్నాను. తలుపులు వేసుకోండి.ఈ మాట బయటకు పోయిందంటే నాకు మాటొస్తుంది."అంటూ బయటకు నడిచాడు వీరభద్రయ్య. అతను చే ిన మహోపకారానికి సంతోషించి జీతంలోనుంచి పట్టుకున్న వెయ్యి రూపాయలు తిరిగి ఇచ్చేశాడు మంజులరావు. జేబులో కుక్కుకున్న ఆరు కాగితాలలో నుంచి కనీసం ఒక్క కాగితమైనా బయటకు తీయలేదు వీరభద్రయ్య. తీ స్తే నిజం బయట పడుతుందని భయం కాబోలు. నిజానికి నిలువ నీడలేదు కదా లోకంలో.

కథ చెప్పటం ముగించాడు కనకాచలం. ఆంజనేయులు బరువుగా నిట్టూర్చాడు. పూర్వకాలం వాడైన ముసలి దయ్యం అనుమానం తీరక అడిగింది-

"ఆ పిల్ల వీరభద్రయ్య కూతురే కదా!"

"వేరే చెప్పాలా?"

"మనుమ లెంతకైనా తగుదురు సుమా!"

"వాళ్ళకన్న మనమే నయం!" అన్నదొక ఆడదయ్యం.

తక్కిన ఆడదయ్యాలు గలగలమని నవ్వాయి. పిల్లదయ్యాలు ఎండుటాకులు తెచ్చి మంటలో వేశాయి. మంట పెద్దదయింది. తారక మహారాజ్ లేచి అభినయంతో చేయి చాపి అన్నాడు-

"రోజూ కథలు చెప్పుకోవటంతోనే సరిపోతోంది. ఎన్నికల మాట ఎవరికీ గుర్తుండటం లేదు. వెంటనే ఎన్నికల ప్రకటన చేయాలి."

ఆంజనేయులు ఏదో అనబోయాడు. అంతలో కన్నులు మిరుమిట్లు గొలిపే మెరుపు! గుండె గుభిల్లుమనే ఉరుము. ఉరుముతో బాటు మర్రిచెట్టు మీద పడింది పిడుగు. ఫెళఫెళమంటూ చీలి నేల కూలింది మర్రిచెట్టు. కోడి కూత వినబడకపోయినా గాలిలో కెగిరి తల కొక దారిని వెళ్ళిపోయాయి దయ్యాలు. చలిమంట చల్లారిపోయింది.

(సమాప్తం)